# హైటెక్ ప్లాన్

ప్రతాప వెంకట సుబ్బారాయుడు

ఆడల్ట్స్ ఓన్లీ

తలుపు చిన్నగా కొట్టిన చ డవడంతో తలంటోసుకుని బెడ్‌రూమ్‌లో జుత్తు చిక్కుతీసుకుంటున్న నే ఫ్రంట్‌రూమ్‌లో కొచ్చాను.

అలాంటి హేండ్సమ్ మగాళ్ళు ాలా అరుదుగా వుంటారు. కన్నెపిల్లలు కలలుకనే రాకుమారుడు. హీమాన్. తేనెరంగ కళ్ళతో.. తదేకంగా ఆ కళ్ళలోకి చూస్తే వశమయిపోతాం. ఉంగరాల జుత్తుని పాపిడి తీద్దామ చాలాసేపు ప్రయత్నించి విసుగొచ్చి వదిలేసినట్టుంది. గుమ్మానికి టచ్ అవుతూ ఆరడుగు పర్సనాల్టీ.

''నమస్కారమండీ..నాపేరు ప్రదీప్. కథ 'హిమబిందు' చదివి పర్సనల్‌గా కంగ్రాట్స్ చెబుదామని వచ్చాను. కాదు. రాకుండా వుండ కపోయాను. అంత బాగుందా కథ'' సమ్మోహనంగా నవ్వుతూ అన్నాడు.


ఆలోచనల నుండి తేరుకుని ప్రతి నమస్ం చేసి లోపలికి ఆహ్వానించి కుర్చీలో కూర్చోమని నేన ెదురుగా కూర్చున్నాను.

నాకు ఇబ్బందిగా వుంది. అమ్మా నాన్న ఏ డి కళ్యాణం చేయించడానికి గుడికి వెళ్ళారు. ఇం ో నేనొక్క దాన్నే వున్నాను.

నేనో వర్ధమాన రచయిత్రిని. ప్రతి విషయ మనస్ఫూర్తిగా ఫీలవడం నాకు చిన్నప్పటినుం అలవాటు..తెలుగంటే చాలా ఇష్టం. అందుకే తెలుగుని అందరి రచనల్లో క్షుణ్ణంగా చదివా. నా భావాలని అక్షరాల్లో పెట్టే అభిరుచిని ఎప్పుడో అలవర్చుకున్నాను. ఆర్నెల్ల క్రితం నన్ను ఇన్స్పైర్ చేసిన సంఘటనని అందమైన కథగా మలిచి ఒక పత్రికకి పంపితే వెంటనే ప్రచురితమయింది. ఆ ఇన్స్పిరేషన్‌తో మరో నాలుగు కథలు పంపాను. నా అదృష్టం. అన్నీ ప్రచురించబడ్డాయి. దాంతో నేను అతి తక్కువ కాలంలోనే రచయితల జాబితాలోకి చేర్చబడ్డాను.

ఒక పత్రిక నిర్వహించిన కథల పోటీలో నా కథకి సెకండ్ ప్రైజ్ వచ్చింది. పోయిన వారం నా కథను ప్రచురించడంతో పాటు నా ఫోటో, చిరునామా కూడా వేసి పాఠకులకి పరిచయం చేయడంతో అమాంతం రికగ్నయిజ్ అయ్యాను. తామర తంపరగా ఉత్తరాలు రావడంతో పాటు.. అభిమానులమంటూ ఇంటికి కూడా వస్తున్నారు. వచ్చినవాళ్ళకి అమ్మా, నాన్నలు కూర్చోబెట్టి బాగానే మర్యాద చేస్తున్నారుకాని..నాకే ఏదో ఫీలింగ్..

ఇవాళ మరీ ఇబ్బందిగా వుంది. 'అమ్మా నాన్నా వుంటే బాగుండేది' పదోసారి అనుకున్నాను మనసులో.



కొద్దిసేపు మౌనం తర్వాత.. అతను చిన్నగా దగ్గి ''కిరణ్మయిగారూ..మీ రచనలు నిజ జీవితాలకి చాలా దగ్గరగా వుంటాయండి..భావాలు ఆర్ద్రంగా వుండి చదివే వాళ్ళ హృదయాలు కరిగిస్తాయి. కళ్ళలో నీళ్ళు నిలిచేలా చేస్తాయి. ఈమధ్యకాలంలో ఇంతగొప్పగా రాయగలిగినవాళ్ళు మరొకరు లేరంటే అతిశయోక్తి కాదు. ఇది పొగడ్త మాత్ర కాదండోయ్! అన్ని తెలుగు పత్రికలు విడవకుండా చదివే అలవాటున్న నేను..మనస్ఫూర్తిగా అంటున్న మాటలివి. పదాలు ఎంత గొప్పగా పేర్చుతారండి మీరు! మీ శైలి మార్వలెస్..మీకు రచయిత్రిగా గొప్ప ఫ్యూచర్ వుందండి..'' అన్నాడు.

''థాంక్సండీ'' అన్నాను ఇబ్బందిగా కదుల్తూ.

''మీరు ఇరిటేటింగ్‌గా ఫీల్ అవుతున్నట్టు అనిపిస్తోంది. మళ్ళీ ఎప్పుడన్నా తీరిక దొరికితే వస్తానండి'' అని లేచి నుంచున్నాడు.

నేను గబుక్కున లేచి ''అబ్బే, అదేం లేదండి'' లోపల ఇబ్బందిగా ఫీల్ అవుతున్నా కర్టెసీ కోసమన్నాను.

అతను నవ్వి బయటకెళ్ళి పార్క్ చేసి వున్న బైక్ స్టార్ట్ చేసి స్పీడ్‌గా వెళ్ళిపోయాడు.

అమ్మా, నాన్నలకి నేనొక్కదాన్నే కూతుర్ని. నాన్న ఒక ప్రైవేట్ స్కూల్లో టీచర్‌గా పనిచేస్తున్నాడు. నేను డిగ్రీ పూర్త చేసి ఆర్నెల్లవుతోంది. ఉద్యోగం కోసం ట్ర చేస్తున్నాను. ఆడపిల్లనని నన్నేనాడూ కట్టడ చేయకపో

యినా..నా హద్దుల్లో నేనుండడం అలవాటు. నాన్నకి నేనంటే ఇష్టం..నన్నెప్పుడు ఆడపిల్లగా చూడలేదు. అమ్మకి మాత్రం చాదస్తం ఎక్కువ.

''ఏంటండీ పెళ్ళి కావాల్సిన పిల్లని చూడ్డానికి ఇలా అభిమానులమంటూ ఎవరెవరో వస్తే అసలు పెళ్ళవుతుందా?'' మొన్నొకరోజు ఎవరో నన్ను చూడ్డానికొస్తే మాట్లాడి పంపించాక నాన్నతో అంది. నాన్న మాత్రం ''దానికి సరస్వతీ కటాక్షం వుందే.. లేకపోతే మీవాళ్ళలో కాని, మావాళ్ళలో కాని కలం పట్టిన వాళ్ళున్నారా? అది రచయిత్రిగా పైకొస్తే మనకు మాత్రం గౌరవం కాదూ! రచయిత్రి అన్నప్పుడు అభిమానులూ వుంటారు. అయినా ఎవరో ఏదో అనుకునే కాలం కాదిది. ఎవరి గురించి వాళ్ళు ఆలోచించుకునే తీరిక వుండడం లేదు'' అని నవ్వాడు.

ఒకరోజు ఆదివారం నాన్నగారు ప్రైవేట్ చెప్పడానికి వెళ్లారు. అమ్మ వంటింట్లో ఏదో పని చేసుకుంటోంది.

బైక్ చప్పుడవడంతో ముందుగదిలోకి వచ్చిచూశాను ప్రదీప్ బైక్‌కి స్టాండ్ వేస్తున్నాడు.

'మాటవరసకి మళ్ళీ వస్తానన్నాడనుకున్నాను నిజంగానే వచ్చాడేంటి? కొంపదీసి పరిచయం పెంచుకోవాలని కాదుకదా! ఇలా మళ్ళీ మళ్ళీ వస్తే ఇంకేమన్నా వుందా.. దీన్నిక్కడితోనే కట్ చేయాలి' అనుకున్నాను.

ప్రదీప్, అతనితోపాటు నాన్నా ఒకేసారి గుమ్మం దగ్గరకి వచ్చారు.

నాన్నకి తనని తను పరిచయం చేసుకుని లోపలికి వచ్చాడు. నాన్న ''అమ్మా కిరణ్మయీ..నీ అభిమానిట చూడు'' అని పిలిచాడు.

నేను బయటకొచ్చాను.

''నమస్కారమండీ..మీ రచనల్ని చదివాక నాకో ఆలోచన వచ్చింది. చదివితేనే మనసులో మెదుల్తున్నాయి కదా దృశ్యరూపంలో ఇంకెంత బావుంటాయో? అనిపించింది. అదేనండి. మీ కథల్ని టీవీలో సింగిల్ ఎపిసోడ్స్‌గా చూస్తే..ఓహ్ ఎంత అద్భుతంగా వుంటుందో..అందుకే 'చంద్రా కమ్యూనికేషన్స్' అని మీరు వినే వుంటారు. అదేనండి ఇప్పుడు అన్ని ఛానల్ టీవీల్లో వాళ్ళు తీసిన సీరియల్సే వస్తున్నాయి. అందులో మా ఫ్రెండ్ పని చేస్తున్నాడు.

మొన్న వాడితో మాటాడుతున్నప్పుడు హఠాత్తుగా మీరు గుర్తొచ్చారు. మీ కథల గురించి చెప్పాను. వాడు వాళ్ళ మేనేజర్‌తో చెప్పాట్ట. ఆయన ఆ కథల పట్ల ఇంప్రెస్ అయి మిమ్మల్ని కలవాలనుకుంటున్నాట్ట! నిన్న ఫోన్ చేసి మా ఫ్రెండ్ చెప్పాడు. మీ అంగీకారంతో వాటిని చిన్న తెరకెక్కించడానికి పర్మిషన్ కావాలి..మీరు 'ఊ' అంటే చాలు'' అన్నాడు.

నాకు మబ్బుల్లో తేలిపోతున్నట్టనిపించింది. ''నా కథలు టీవీలో'' ఆ ఆలోచనే నా మనసుని పురివిప్పి నాట్యం చేయించింది.

''నేను చెప్పలేదటే అమ్మాయికి మంచి భవిష్యత్తుందని..'' అని నాన్న వంటింట్లో వున్న అమ్మకి వినబడేలా అరిచి చెప్పి..''కానీ అమ్మాయి స్టూడియోల చుట్టూ తిరగడాలుండవు కదా! అలాంటివైతే ఒప్పుకోము'' ప్రదీప్ వైపు తిరిగి అనుమానంగా అన్నాడు.

''అవసరం లేదండి..ఒకట్రెండుసార్లు వస్తే చాలు. అదీ ఆవిడతో మీరు వద్దురుగాని..తర్వాతంతా నేనే చూసుకుంటాను. అభిమానిగా ఆవిడకి నేను గుర్తుంటే చాలు. నాకదే చాలు..పైగా నేను చేస్తున్నది కూడా ఏం లేదు. ఆవిడకి టాలెంటుంది.

నాకు అవసరానికి సహాయం చేసే పొజిషన్లో వున్న స్నేహితులున్నారు. మీరు చెయ్యాల్సిందల్లా రేపు మీ దగ్గర రెడీగా వుంటే చాలు. కథల ఫైల్ పట్టుకురావడం మర్చిపోవద్దు. నేను రేపొస్తాను'' అని చెప్పి వెళ్ళిపోయాడు.

మళ్ళీ నా మనసుని దూదిపింజ చేసి వెళ్ళాడు. నాన్నైతే సరేసరి, చిన్నపిల్లాడైపోయాడు. అమ్మతో నా గురించి కలలుగంటూ చెప్పడంతోటే తెల్లారిపోయింది.

మరుసటిరోజు ప్రదీప్ కారు తీసుకొచ్చి..ఒక ఛానల్ టి.వి ఆఫీసుకి తీసుకెళ్ళాడు. మమ్మల్ని రిసెప్షన్‌లో కూర్చోబెట్టి తను నా కథల ఫైల్ తీసుకుని 'ఇప్పుడే వస్తానని' చెప్పి మెట్లెక్కి పైకెళ్ళాడు.

కొద్దిసేపటికి వచ్చి ''సార్ సార్, మావాడిప్పుడే రవీంద్ర భారతిలో జరుగుతున్న ముఖ్యమంత్రి కార్యక్రమం కవర్ చేయడానికి వెళ్ళాట్ట. అక్కడికి మనం వచ్చేముందు ఫోన్ చేశాను. రమ్మన్నాడు. సడెన్‌గా వెళ్ళాల్సివచ్చిందట. ఒకతను చెప్పాడు'' అన్నాడు.

నాకు ఒక్కసారిగా నీరసం ముంచుకొచ్చింది. నాన్నకూడా చాలా డిజప్పాయింట్ అయ్యారు.

''మీరేం వర్రీ అవద్దు. నేను రెండు మూడు రోజుల్లో కలిసేలా చూస్తాను'' అని మమ్మల్ని ఇంటి దగ్గర దింపాడు.

వారం రోజుల పాటు ప్రదీప్ కన్పించలేదు. సడెన్‌గా ఒకరోజు-



## వయాగ్రా ఏం చెబుతుందంటే...

సెక్స్ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు మనిషి చేస్తున్న అన్వేషణ మూలికలు, ఊరపిచ్చుక లేహ్యాల నుంచి వయాగ్రా దగ్గరకు వచ్చి ఆగింది ప్రస్తుతానికి. ప్రపంచవ్యాప్తంగా వయాగ్రా అమ్మకాలు బ్రహ్మాండమైన స్థాయిలో జరుగుతున్నాయి. ఫార్మాస్యూటికల్ కంపెనీలు కూడా ప్రారంభంలో ఇంతటి సంచలనాన్ని ఊహించలేదంటే వయాగ్రా ఏ స్థాయిలో విజయవంతం అయ్యిందో అర్థం అవుతుంది. వయాగ్రాను మార్కెట్లో ప్రవేశపెట్టి దాదాపు మూడు సంవత్సరాలు కావస్తున్న సందర్భంలో కొన్ని ముఖ్యమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి.


★ కేవలం అమెరికాలోనే 30 మిలియన్ల పురుషులు ఇంపొటెన్సీతో బాధపడుతుంటే కేవలం 2.7 మిలియన్లమందే డాక్టర్ల వద్దకు వెళ్లి అందుకు ట్రీట్‌మెంట్ తీసుకున్నారు. చాలామంది మగవాళ్లు తమ ఇంపొటెన్సీ గురించి ఆఖరకు డాక్టర్ల దగ్గర కూడా చెప్పుకోవటానికి సిగ్గుపడుతున్నారు. వాళ్లకు వయాగ్రా దివ్యౌషధంలా కన్పించటంలో ఏమాత్రం వింత లేదు.

★ ఆల్కహాల్, ధూమపానం వల్ల సెక్సువల్‌గా స్తంభనలు తగ్గుతాయని డాక్టర్లు చెబుతున్నా వయాగ్రా వుంటే మనకెందుకు చింత అన్న ధోరణి ఎక్కువమంది మగవాళ్లలో కన్పిస్తుంది కానీ ఆ అలవాట్లను మానటంలేదు.

★ వయాగ్రా ఇలా వేసుకోగానే టపీమంటూ అలా సెక్స్‌కు సిద్ధం కావద్దని డాక్టర్లు చెబుతున్నారు. ఎందుకంటే వయాగ్రా పనిచేసేందుకు కనీసం గంట సమయం తీసుకుంటుంది. అయినాసరే మగవాళ్లు ఆ గంటసేపే వెయిట్ చేయలేకపోతున్నారట.

★ వయాగ్రా అమ్ముతున్న రేటు చాలా ఎక్కువ అయినా కూడా మగవాళ్లు ఏమాత్రం ఆలోచించకుండా వేలంవెర్రిగా వయాగ్రాలను కొంటున్నారు. దాన్నిబట్టి ఏం తెలుస్తుందంటే సెక్స్ సుఖంకోసం ఎంత ఖర్చయినా పెట్టేందుకు మగవాళ్లు సదా సిద్ధంగా వున్నారని!

**-ఆదెళ్ల**



''ఇదిగోండి కిరణ్మయిగారూ..మీకు నేనిచ్చి మాట నిలబెట్టుకున్నాను'' అని ఒక కాగితం నా చేతి పెట్టాడు. అది 'చంద్రా కమ్యూనికేషన్స్' పేరు ప్రస్న లెటర్ హెడ్. అందులో 'నా కథలు షూట్ చెయ డానికి అధికారికంగా హక్కులిస్తూ పేపర్ మీద రాసిస్తే ధల్ని అప్రూవల్‌కి పంపుతామని' అనుమతి కోరుతూ బర్. చెప్పొద్దూ గాల్లో తేలిపోయాను.

పాపం, ఆ పనుల్లో తిరుగుతున్నట్టున్నాడు ందుకే ఇంటికి రాలేకపోయాడు. మొదటిసారి అతని మంచి అభిప్రాయం నా మనసులో చోటుచేసుకుంది.

''నేను వైట్ పేపర్ మీద కథలని అప్రూవ పంపించడానికి, షూట్ చేయడానికీ అభ్యంతరం లేద రాసిచ్చాను.

''హమ్మయ్య మిగతా ఏర్పాట్లు నేను చేసు టా'' అని చెప్పి వెళ్ళిపోయాడు.

మళ్ళీ మూడురోజుల తర్వాత వచ్చాడు ''ణ్మయి గారూ ఇదిగోండి నాలుగువేల రూపాయల అ స్ చెక్కు..వచ్చేవారం నుండి అన్నపూర్ణ స్టూడియో రెగ్యులర్ షూటింగ్, ప్రతి ఎపిసోడ్ టెలికాస్ట్ అయ్యే ందు మీకు బ్యాలన్స్ చెక్ లిస్తుంటారు. చంద్రా కమ నికేషన్స్ ప్రొడ్యూసర్ మాత్రం మిమ్మల్నోసారి కలవాలన్నా తర్వాత అపాయింట్‌మెంట్ తీసుకుని వస్తాను' న్నాడు.

మూడురోజుల తర్వాత హఠాత్తుగా వచ్చి ప్ర డ్యూసర్‌ని కలవాలన్నాడు.

''అది కాదండీ..నాన్నగారు వాళ్ళ చెల్లెలిక ట్లో బావుండడం లేదని లెటరొస్తే మొన్నరాత్రి తెనా వెళ్ళారు. నేనొక్కదాన్నే రావాలి..'' అన్నాను సంశయంగా

''ఏం ఫర్వాలేదు రండి.నేను దిగబెడతా.' న్నాడు.

నాకేం చేయాలో పాలుపోలేదు. నాకోసం.. నంతగా కష్టపడుతున్నప్పుడు..వెళ్ళకపోతే ఏం బాగుంట ది. నన్నేమైనా కొరుక్కుతింటాడా? పోనీ అమ్మని తీసుకె మంటే..రకరకాల ప్రశ్నలతో అనుమానాలతో స గుతూ గొడవ చేస్తుంది. బుర్ర పాడుచేస్తుంది. నాన్నకె హా ఇష్టమేనాయే!

''మీరు పక్కవీధిలోవున్న టైప్ ఇనిస్టిట్యూట గ్గరుండండి. నేను వచ్చి బండెక్కుతాను'' అన్నాను.

అతను చిత్రంగా భుజాలు కదిపి నవ్వుతూ వెళ్ళిపోయాడు.

నేను పక్కింటి పిన్నిగారితో కబుర్లు చెబుతున్న మా అమ్మ దగ్గరకెళ్ళి ''ఫ్రెండ్ దగ్గరకెళ్తున్నాను. వచ్చేటప్పటికి కొద్దిగా ఆలస్యమవుతుంది'' అని చెప్పి మా అమ్మ వివరాలడిగేలోపే వేగంగా బయల్దేరాను.

నేను బండెక్కి 'ఎవరన్నా చూస్తున్నారేమో' అని చుట్టుపక్కల చూసి ''తొందరగా పదండి'' అన్నాను.

ప్రదీప్ బైక్‌ని ముందుకురికించాడు.

ఒక హోటల్ ముందు బైకాపి ''కిరణ్మయిగారు ఇఫ్ యూ డోంట్ మైండ్..పొద్దున్నించి ఊరంతా తిరుగుతున్నాను. కాస్త రిఫ్రెష్ అయి వెళదాం..జస్ట్ టెన్ మినిట్స్ అంతే. పైగా అక్కడికి తీసుకెళ్ళాల్సిన అర్జంట్ ఫైలొకటి రూంలో వుంది. ఇది మా ఫ్రెండ్ హోటలే. పదండి'' అన్నాడు.

నేను వారించబోయాను. అప్పటికే అతను వేగంగా ముందుకడుగు వేయడంతో అనుసరించక తప్పలేదు.

అతను కీస్ తీసుకుని పైకి తీసుకెళ్ళి రూమ్ డోర్ తీశాడు. రూమ్‌లో స్ప్రే చెయ్యబడిన పెర్‌ఫ్యూమ్ ఘాటుగా నాసికాపుటాలకి సోకింది. ''మీరలా కూర్చోండి'' అని కుర్చీ చూపించి, ''నేను ఇప్పుడే స్నానం చేసొస్తాను..అన్నట్టు మీకో గుడ్‌న్యూస్. మన కథల్ని షూట్ చేయడమే కాకుండా సైమల్టేనియస్‌గా మరో సీరియల్ కూడా తీయాలనుకుంటున్నార్ట. మిమ్మల్నే ఒక మంచి థీమ్ తీసుకుని నవల ప్రిపేర్ చేయమన్నారు. సో మీరు అది కూడా ఆలోచించండి. లేదూ కాస్త రిలాక్స్ అవ్వాలనిపిస్తే అదిగో అక్కడ టీపాయ్ మీద వున్న ఆల్బమ్ చూడండి. అందులో నేను బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌గా వివిధ దేశాలు తిరిగి తీయించుకున్న ఫోటోలున్నాయి'' అని బాత్రూంలోకి వెళ్ళబోతూ టి.వి ఆన్ చేసి మంద్రంగా వినిపించేట్టు పెట్టాడు.

రకరకాల ఇంగ్లీష్ సాంగ్స్ వస్తున్నాయి. సడన్‌గా అవి కట్ అయి అశ్లీలంగా వున్న చిత్రాలు రాసాగాయి. అప్పుడప్పుడూ న్యూడ్ సీన్స్ కూడా కనిపించసాగాయి. నా ఒళ్ళంతా ఏసీలో కూడా హీట్ అవసాగింది. నరనరాల్లో తీయదనం ప్రవహిస్తున్న ఫీలింగ్..టి.వి ఆఫ్ చేద్దామనుకున్నాను. స్విచ్ కనిపించలేదు. అక్కడ నుండి దృష్టి మరల్చుకుని టీపాయ్ వైపు చూశాను. అక్కడ రెండు ఆల్బమ్స్ వున్నాయి. అందులో ఒకటి తీశాను. రకరకాల భంగిమల్లో స్త్రీ, పురుషుల నగ్న చిత్రాలున్నాయి. నా ఒంటినిండి వెచ్చటి ఆవిర్లు వెలువడసాగాయి. కన్నులు అరమోడ్పులవుతున్నాయి. అంతలోనే బాత్రూం తలుపు తెరుచుకుంది. ''అరే ఆ ఆల్బమ్ ఎందుకు తీశారు?'' దాదాపు నామీద పడి ఆల్బమ్ అందుకున్నాడు. అతను టవల్ మీదున్నాడు. అతని శరీరం నుండి సబ్బు సువాసనలు. అచ్ఛాదన లేని విశాలమైన ఛాతీపై నీటి బిందువులతో మెరుస్తూ దట్టంగా వున్న వెంట్రుకలు. ఆల్బమ్ లాక్కుంటున్నప్పుడు అతని బలమైన చేయి నా వక్షోజానికి తగిలింది. తాపానికి స్విచ్ వేసి తెరతీసినట్టయింది. ప్రదీప్ నన్ను గట్టిగా కౌగలించుకుని ''మీకెప్పట్నించో చెబుదామనుకుంటున్నాను. ఐ లవ్ యు కిరణ్మయి. మీకెలాగూ మంచి ప్యూచరుంది. నన్నూ మీ జీవితంలో భాగస్వామిని చేయరూ..ప్లీజ్'' అంటూ నా పెదాల్ని తన పెదాలతో మూసేశాడు. చేతుల్లో ఎక్కడెక్కడో తడుముతున్నాడు. ఆ స్పర్శ..మొట్టమొదటిసారి అనుభవంలోకి వచ్చి ఆ పురుష స్పర్శ ఏవేవో లోకాలకి తీసుకెడుతోంది. ప్రతిఘటించలేని అసహాయత్వం..అక్కడి వాతావరణం నన్నెప్పుడో వివశురాల్ని చేసింది. కొద్దిక్షణాల్లో జరక్కూడనిది జరిగిపోయింది.

నన్ను తప్పక పెళ్ళి చేసుకుంటానని..మా నాన్నతో రేపే వచ్చి మాట్లాడతానని చెప్పి టెలిఫోన్ దగ్గరకెళ్ళి ఏదో నెంబర్ డయల్ చేసి ''శ్రీకర్ వున్నాడా?'' అని అడిగి..''అరె..నాకోసం ఇప్పటిదాకా ఎదురుచూసి ఇప్పుడే వెళ్ళిపోయాడా..'' అని ''ప్చ్..సారీ కిరణ్మయీ ఆయనెళ్ళిపోయాట్ట..టైం అయిపోయింది కదా! పోన్లే రేపెలాగైనా అపాయింట్‌మెంట్ ఫిక్స్ చేస్తాను. మనం రేపెళ్దాం'' అన్నాడు.

నేనేం మాట్లాడలేదు.


నన్ను పక్క వీధిలో దింపి వెళ్ళిపోయాడు. నేను ఇంటికెళ్ళేసరికి మా నాన్న వచ్చి వున్నాడు. ''ఎక్కడికెళ్ళావమ్మా? వెళ్తూ ఎక్కడికెళ్తున్నావో అమ్మకి చెప్పలేదుట. అమ్మ తెగ గాబరా పడుతోంది'' అన్నాడు.

''శాంతి ఇంటికి వెళ్ళా నాన్నా'' అని చెప్పి లోపలికెళ్ళిపోయాను.

నా మనసంతా వికలమయిపోయింది. 'అలా జరక్కుండా వుంటే బాగుణ్ణనిపిస్తోంది. రేపు అతను ముఖం చాటేస్తే' కళ్ళల్లో నీళ్ళు నిలిచాయి.

మరుసటి రోజు బాంక్ కెళ్ళొచ్చిన మా నాన్న ''అమ్మా నువ్వేసిన చంద్ర కమ్యూనికేషన్స్ వాళ్ళ చెక్ బౌన్స్ అయిందట'' అన్నారు ఆందోళనగా..

నేను వెంటనే మా నాన్నని తీసుకుని చంద్రా కమ్యూనికేషన్స్ ఆఫీసుకెళ్ళి అడిగితే..ఆ లెటర్ హెడ్..చెక్ వాళ్ళవి కావుట. అసలు వాళ్ళకి ప్రదీప్ అనేవాడెవడు తెలియదట.




నన్ను నిలువునా నిస్సత్తువ ఆవరించింది.

''ఆ అబ్బాయి మననెందుకు మోసం చేసాడమ్మా'' అన్నాడు మా నాన్న విచారంగా.

కలల ప్రపంచం చూపించి దారుణమైన మోసం చేశాడు. అసలు విషయం తెలిస్తే ఆయన బ్రతకడు. కడుపులో బడబాగ్నిని దాచుకుని కన్నీళ్ళు పెట్టుకున్నాను.

''ఆ కన్నీళ్ళెందుకమ్మా..ఇప్పుడేమైందని. ఇవాళ కాకపోతే రేపన్నా నువ్వు అభివృద్ధిలోకొస్తావు'' అన్నారు నా తలమీద చేతులేసి నిమురుతూ. ★